రైతాంగ వ్యతిరేక ప్రభుత్వాలకు పతనంతప్పదు

- స్మార్ట్ మీటర్లతో ఉచిత విద్యుత్తుకు మంగళమే
- మీటర్లను బిగించడం మానుకోకపోతే ఉద్యమంతీవ్రతరం చేస్తాం
- ఏ.పి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ .కాటమయ్య హెచ్చరిక

విశాలాంధ్ర - పలమనేరు : కేంద్రం ప్రభుత్వ ఒత్తిళ్లకు తలవొగ్గి రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ పంపు మోటార్లకు మీటర్లు పెట్టే కార్యక్రమాన్ని బరితెగించి చేస్తున్నదని రైతు వ్యతిరేక ప్రభుత్వాలకు పత నం తప్పదని ఏ.పి. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ .కాటమయ్య పేర్కొన్నారు.శుక్రవారం పలమ నేరు ఏపీ ఎస్‌డిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం ముందు ఏ పీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.జనార్ధన్ నాయకత్వంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాటమయ్య మాట్లా డుతూ.. గతంలో వైయస్సార్ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత విద్యుత్తుకు శ్రీకారం చుట్టి మొదటి సంతకం స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి సంతకం పెట్టారని కానీ నేడు తన కొడుకు జగన్మోహన్ రెడ్డి ఈ పథకానికి మంగళం పాడేందుకు శ్రీకారం చుట్టారని ఎద్దేవ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం వ్యతిరేకిస్తుంటే ఏకపక్షంగా వ్యవహరిస్తూ 6000 కోట్లు మీటర్లు కు ఖర్చు పెట్టడం పెట్టడాన్ని ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు.రాష్ట్రంలో రైతులకు పండిం చిన పంటకు గిట్టుబాటు ధరలకు లేక అల్లాడుతుంటే రైతన్న పై మరింత భారాన్ని మోపడం ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు రైతు వ్యతిరేక చర్యలకు ప్రభుత్వం పాల్పడుతున్నదని విమర్శించారు డ్రిప్ ఇరిగేషన్ చెల్లించాల్సిన బకా యిలు నేటికి చెల్లించకపోవడం దారుణం అన్నారు రైతు భరోసా కేంద్రాలు ఉత్సవ విగ్రహాలుగా మారిపో యిందని రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, అందుబాటులో లేవని పేర్కొన్నారు టమో టా, మామిడి, పాలు, పట్టు, రైతాంగం గిట్టుబాటు ధరలు లేకుండా రైతులు ఇబ్బందులకు గురి అవుతు న్నారని తెలిపారు.ఏ.పీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి. జనార్ధన్ మాట్లాడుతూ వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు పెడితే రైతులు తిరుగుబాటు చేయడం ఖాయమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమిళనాడు తెలంగాణ ప్రభుత్వాలు వెనుకంజ వేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా వ్యవ హరిస్తూ దుస్సాహం చేస్తూ ఉందని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా రైత్యాంగాన్ని సమీకరించి మీటర్ల పై ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శికే. మునిరత్నం నాయుడు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా రైతాంగం పోరాటం వలన ఉచిత విద్యుత్తు పథకం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు కార్మిక సంఘ నేతలు ఎం.సుబ్రహ్మణ్యం, బుర్ర మంజునాథ్ బాబు, గుర్రప్ప, రఘు, గోపి, శంకరయ్య, విజయ గౌరీ,జమీలాబి,తదితరులుపాల్గొన్నారు.అనంతరంఅసిస్టెంట్ఇంజనీర్‌గారికివినతి పత్రాన్ని సమర్పించారు.

అక్రమ కేసులకు భయపడం

సీఐకృష్ణమోహన్‌పై ప్రైవేటుకేసు దాఖలుచేస్తాం: బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ నేతలపై అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో పోలీసులు పెట్టే అక్రమ కేసులకు తాము భయపడే ప్రసక్తే లేదని ఆ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ఒత్తిళ్లతో పోలీసులు తమ పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించారని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించిన శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ కృష్ణమోహన్ పై తాము హైకోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. తమపై అక్రమ కేసులు పెట్టే కొద్దీ మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు. శ్రీకాళహస్తి వైసీపీ నేతలు, పోలీసులు తమకు కొత్త అనుభవాలు నేర్పుతున్నామన్నారు. 1952 నుంచి ఇంతవరకు ఇలాంటి నీచరాజకీయాలు తామెపుడూ చూడలేద న్నారు. శ్రీకాళహస్తి చరిత్రలో ఒకేసారి 39మంది తెలుగుదేశం పార్టీ నేతలపై తప్పుడు కేసులు పెట్టిన దాఖలాలు ఇంతవరకు లేదన్నారు. వలంటీరు చంద్రశేఖర్ తీసుకెళ్ళిన బాలిక చంద్రిత ఆచూకీ కనుగొనాలని... ఆ బాలిక తల్లిదండ్రులకు న్యాయం చేయాలని తమ పార్టీ నేతలు శాంతియుతంగా ఆందోళన చేస్తే శ్రీకాళహస్తి గ్రామీణ సీఐ కృష్ణమోహన్ 14మంది ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు బనాయించారన్నారు. ఇదే కేసు విషయంలో వినతిపత్రం సమర్పించడానికి వెళితే విధులకు ఆటంకం కలిగించారని... దొమ్మీకి పాల్పడ్డారంటూ శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసులు 25మంది టీడీపీ నేతలపై అక్రమ కేసు బనాయించారన్నారు. ఈ రెండూ అక్రమ కేసులేనని ఆయన చెప్పారు. ఈ కేసుల విషయంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రంగనాథం శ్రీకాళహస్తి పోలీసులను మందలించారన్నారు. న్యాయం తమ వైపు ఉన్నందునే తమ పార్టీ నేతలకు న్యాయస్థానం వారు బెయిల్ మంజూరు చేశారన్నారు. ప్రజల పక్షాన నిలబడటమే తమ తప్పా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల కోసం... న్యాయం కోసం... ధర్మకోసం తాము చావడానికైనా సిద్ధమేనన్నారు. చంద్రశేఖర్ అనే వలంటీరు చంద్రిత అనే బాలికను తీసుకెళ్లి 10 నెలలు దాటుతున్నప్పటికీ పోలీసులు అతనిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా కేవీబీపురం మండలం కోవనూరు సమీపంలోని తెలుగుగంగ కాలువలో దొరికిన యువతి... ఏర్పేడు మండలం అంజిమేడు సమీపంలోని రాళ్లివాగులో దొరికిన యువకుని శవం ఎవరివో తేల్చాలన్నారు. ఈ రెండు మృతదేహాలకు సంబంధించి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన రెడ్డి సమాధానం చెప్పాలని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏమి కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. వైసీపీ నేతలు పెట్టే అక్రమ కేసులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. వాటిపై తాము న్యాయ పోరాటం చేస్తామన్నారు.కార్యకర్తలుఅందరూఐకమత్యంగాఉంటూ...వైసీపీఅక్రమాలనుఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గాలి చలపతినాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, గుమ్మడిపూడి దశరథాచారి,రంగినేనిచెంచయ్యానాయుడు,తాటిపర్తిరవీంద్రనాథరెడ్డి,కామేష్‌యాదవ్,రావిళ్లమునిరాజానాయుడు, షాకీరాలీ, జిలానీ బాషా, ఢిల్లీ బాబు, కయ్యూరి దిలీప్, రేణుకాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మౌలానాఅబుల్‌కలాంఆజాద్ జయంతి



విశాలాంధ్ర -తిరుపతి : భారత దేశ తొలి విద్యా శాఖా మంత్రిగా విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి, స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న "శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్" జయంతిని "జాతీయ విద్యా దినోత్సవం" గా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా ఆ మహనీయునికి నా ఘన నివాళులు.భారత రత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134 వ జన్మదినం సందర్భంగా ఘన నివాళులు.తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సుప్రజ మేడం ఆధ్వర్యం లో జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయం నందు భారత రత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 134 వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశపు మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ మన స్వాతంత్ర్య పోరాటానికి మరియు దేశ నిర్మాణానికి ఎంతో కృషిచేశారు, అయన జన్మదినాన్ని గా జరుపుకుంటున్నాము.స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రిగా 11 సంవత్సరాలు నిర్విరామంగా పనిచేసి, జాతీయాభివృద్ధికి, విద్యారంగం బలోపేతానికి కృషి చేశారని, అటువంటి మహనీయుడ్ని స్మరించుకోవడం, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమములో ఏ.ఓ వనజాక్షి, యస్.బి సిఐ రామకృష్ణ ఆచారి, ఆర్.ఐ చలపతి డి.పి.ఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోరవానలోనూ గడపగడపకు...

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణ పరిధిలో శుక్రవారం సూళ్లూరుపేట శాసనసభ్యులు తిరుపతి తిరుమల ట్రస్ట్ బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న జోరువానలోనూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగించారు. 11వ వార్డు కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి నివాసముంటున్న అపార్ట్మెంట్ నుంచి ఈకార్యక్రమం మొదలైంది. కార్యకర్తలు 10000వాలాలు పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. కిలివేటి సంజీవయ్యను గజమాలలతో సత్కరిం చారు. హాజరవ్వడానికి అక్కడికి చేరుకున్న పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృ ష్ణారెడ్డి, మండల అధ్యక్షరాలు ధనలక్ష్మి, కలికి మాధవరెడ్డి, ప్రముఖ న్యాయవాది, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, కట్టా ఘ్న ఆరాధిస్తున్న శాసనసభ్యులకు స్థానికులు నీరాజనం పట్టారు. ముస్లింవీధిలో ఉన్న మౌ లాలి దర్గావద్ద నాయకులతో కలిసి సంజీవయ్య ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.. ఈకార్యక్రమంలో సంజీవ య్య మాట్లాడు తూ ప్రతిగడప వద్దకు సంక్షేమఫలాలు అందించ డమే, తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి లబ్ధిదా రుడికి న్యాయంగా అందవలసిన సంక్షేమకార్యక్రమాల ఫలాలు నేరుగా అందుతు న్నాయా, లేదా అన్న విషయం తెలుసుకునేందుకే తాము ఈకార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈకార్యక్రమంలో సచివాల యసిబ్బంది, అన్నిశాఖలఅధికారులు,స్థానికయువతఫరూక్,జునీద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కాల్వకు విముక్తి

విశాలాంధ్ర - ఎస్ఆర్‌పురం: ఉడమలకుర్తి పంచాయతీ ఎన్ .ఎస్.డిపురం గ్రామంలో కొండ కాలువను కొంతమంది తమ స్వార్థం కోసం కాలువను ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు. గ్రామస్తులు రెవిన్యూ అధికారులకు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన తహసిల్దార్ షబ్బీర్ భాష, రెవెన్యూ సిబ్బందిని తనిఖీ చేయమన్నారు. వీఆర్వో సుబ్రహ్మణ్యం, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి జోష్ణ, సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆక్రమణకు గురైన కాలువను గుర్తించి జెసిబి సహాయంతో పునరుద్ధించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ భూమిని, కాలువను, స్మశానాలను, ఆక్రమిం చుకున్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామస్తులు అందరూ వెంటనే స్పందించిన రెవెన్యూ సిబ్బందిని పంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ చిట్టి, వీఆర్‌పి మనోహర్, వాలంటీర్లు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వని మోడీ గోబ్యాక్

- నల్ల బ్యాడ్జీలతో సిపిఐ నిరసన

విశాలాంధ్ర - పలమనేరు : భారత ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ఆంధ్ర రాష్ట్రమైన విశాఖ మహా నగరానికి వస్తున్న సందర్భంగా వామపక్ష పార్టీల పార్టీ పిలుపు మేరకుపలమనేరు బస్టాండ్ టవర్ క్లాక్ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ పలమనేరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఫ్లగ్ కార్డులు చేతబట్టి ఏ పీ కి ప్రత్యేక హెూదా ఇవ్వని విభజన హామీ చట్టాలను అమలు చేయని వెనుకబడిన రాయలసీమ కోస్తాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వని పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయని విశాఖలో రైల్వే జోన్ హెూదా కల్పించని, "నరేంద్ర మోడీ గో బ్యాక్" "గో బ్యాక్" నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కాటమయ్యలు మాట్లాడుతూ... ఆంధ్ర రాష్ట్రం విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏ పీ కి ఇచ్చిన ప్రత్యేక హెూదా యువజన హామీ చట్టాలను హామీలను నెరవేర్చకుండా 5 కోట్ల మంది తెలుగు ప్రజలను దగా వంచన మోసం చేసి ఏ మొఖం పెట్టుకొని మోడీ విశాఖ నగరానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో రెండు రోజులు పర్యటన సందర్భంగా విచ్చేసిన మోడీ బహిరంగ సభలోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక హెూదా ఇవ్వాలని వెనుకబడిన రాయలసీమ కోస్తా జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన హామీ చట్టాలను నెరవేర్చాలని 32 మంది ప్రాణ త్యాగాలు చేసి ఆశువులు బాసి సాధించుకొని లాభాల బాటలో పయనిస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి ఆపాలని విశాఖ మహా నగరానికి రైల్వే జోన్ హెూదా తదితర డిమాండ్లను కల్పించే విధంగా మోడీ అధికారంలో ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమం లో సిపిఐ చిత్తూరు జిల్లా సహాయ కార్యదర్శి టీ. జనార్దన్ పలమనేరు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శిమద్దెల సుబ్రహ్మణ్యం, పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏ. గుర్రప్ప, పి. మార్కండేయ, సంగీతం గుర్రప్ప పి..రఘు తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

పంచమితీర్థానికి విస్తృతంగా ఏర్పాట్లు: టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామని టిటిడి ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల వాహనసేవలు, పంచమితీర్థం ఏర్పాట్లపై శుక్రవారం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో జెఈవో శ్రీ వీరబ్రహ్మం, తిరుపతి ఎస్పీ శ్రీ పరమేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కుమారి అనుపమ అంజలి ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ నవంబరు 20 నుండి 28వ తేదీ వరకు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, ఇందుకోసం నవంబరు 19న అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయని, ఎస్వీబీసీ తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తామని వివరించారు. పంచమితీర్థానికి విశేషంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని, ఈసారి ప్రత్యేకంగా కంపార్ట్‌మెంట్లు, జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆలయం నుండి తిరుచానూరు వరకు పడి ఊరేగింపుగా వచ్చే మార్గాల్లో అవసరమైన రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని తిరుపతి ఎస్పీని, కార్పొరేషన్ కమిషనర్‌ను కోరారు. పుష్కరిణిలోకి విడతలవారీగా భక్తులను అనుమతిస్తామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. పంచమితీర్థం రోజు భద్రతా విధులకు 2500 మంది పోలీసులను వినియోగిస్తామని, వీరికి భోజనం, బస తదితర అన్ని వసతులు కల్పిస్తామని చెప్పారు. టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో చక్కటి ఏర్పాట్లు చేస్తున్నా యని, జెఈవో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.ఈ సమీక్షలో ఎస్వీబీసీ సిఈఓ షణ్ముఖ్ కుమార్, అదనపు ఎస్పీ కులశేఖర్, టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, విజివో మనోహర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డి, డిఇ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం గూడూరు మున్సిపాలిటీ రెండవ పట్టణం, దివి పాలెం-2 ఇందిరమ్మ కాలనీ, ప్రశాంతి నగర్ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు, గూడూరు మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకం నేరుగా ప్రజలకే చేరే విధంగా సచివాలయ వ్యవస్థను, వాలంటరీ సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు. ఈ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల పనితీరు పై అసంతృప్తిగా ఉందన్నారు. పనితీరు మార్చుకోవాలని సిబ్బందికి సూచనలిచ్చారు. సచివాలయం పరిధిలోని 39 మంది వలంటీర్లకు వెంటనే నోటీసులు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ కి ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు, తాగునీటి పైప్‌లైన్ వేయాలని స్థానికులు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణ పరిష్కార చర్యలలో భాగంగా ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ కాలనీలో తమ పరిసరాలలో ఎవరికి తెలియని కొంతమంది అపరిచితులు, రౌడీలు రాత్రి వేళల్లో తిరుగుతున్నారని, యువకులు బైకులపై తిరుగుతూ అధిక శబ్దాలు చేస్తూ ప్రవర్తిస్తున్నారని ప్రజలు భయాందోళనలో ఉన్నారని కొంతమంది స్థానికులు ఎమ్మెల్యేకి తెలిపారు. వెంటనే సీఐతో ఆయన చరవాణిలో మాట్లాడారు. వెంటనే సీఐ దశరథరామారావు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఆకతాయిలు రౌడీలపై చర్యలు తీసుకోవాలని సీఐకు సూచించారు. అనుమానస్పదంగా ఎవరైనా ప్రవర్తిస్తున్నట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకో వాలని సీఐను కోరారు. గూడూరు రూరల్ సీఐ దశరథ రామారావు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో రౌడీలు, ఆకతాయిల ఆటకట్టిస్తామన్నారు. అటువంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, సన్నీ బోయిన మహేంద్ర యాదవ్, ఎస్సీ నాయకులు ఎస్వీ. రమణయ్య, బీసీ నాయకులు రమేష్‌యాదవ్,రమాదేవి, కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనాధాశ్రమానికి యునైటెడ్ ఫోరం చేయూత



విశాలాంధ్ర - గూడూరు : కోవూరుకు చెందిన ఎస్మార్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న బాలల అనాధాశ్రమానికి ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరమ్ సభ్యులు శుక్రవారం రూ. పదివేలు సహాయం అందించారు. ఈ సందర్భంగా ఫోరమ్ జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘ వేంద్ర మాట్లాడుతూ అభాగ్యులను ఆదరిస్తున్న నిర్వాహకులు రవి, అరుణలం అభినందనీ యులన్నారు. ఈ ట్రస్ట్ కు ప్రభుత్వం నుండి, సహాయం అందేలా ప్రయత్నిస్తామన్నారు. ఫోరం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికి 1 లక్ష 40 వేల రూపాయయలు ట్రస్ట్ తరపున సహాయం అందించా మన్నారు. దాతలు ఇలాంటి నిజమైన సేవలందించేవారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాకాని వెంకటేశ్వర్లు, ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవం



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యూనియన్ బ్యాంకు 104వ వ్యవస్థాపక దినోత్సవం శుక్రవారం శ్రీకాళ హస్తిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత ఏజీఎం వెంకటముని బాపూజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాతాదారుల మధ్య కేక్ కట్ చేసి వారికి పంచి పెట్టారు. అనంతరం యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు అందిస్తున్న సేవలను తెలియజేశారు. దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థ పాత్ర వివరించారు. మారుతున్న ప్రపంచ అవసరాల నేపథ్యంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు డిజిటలైజేషన్ దిశగా నడుస్తున్నాయన్నారు. రాబోవు రోజులలో బ్యాంకింగ్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర నాయుడు, మెప్మా సీఈవో కావమ్మ, బ్యాంకు మేనేజర్ తిమోతి తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ ఈవోగా వెంకటేశు

- రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

విశాలాంధ్ర - తిరుపతి: కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ఈవోగా వెంకటేశు ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం కాణిపాకం ఆలయ ఇన్ ఛార్జీ ఈవో గా విధులు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్ ను కర్నూలు ఇంచార్జీ డిప్యూటీ కమిషనర్ గానే బదిలీ చేస్తున్నట్లు సమాచారం. సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో రెవెన్యూశాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు 2021 సంవత్సరంలో కాణిపాకం ఆలయ ఇంచార్జీ ఈవో గా 2022 జులై నెలవరకు విధులు నిర్వహిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆలయ ఈవో వెంకటే శు ను కడపకు బదిలీ చేస్తూ ఆస్థానంలో కాణిపాకం ఆలయ ఇంచార్జీ ఈవో గా కాకినాడ ఆర్ జెసి గా విధులు నిర్వహిస్తున్న సురేష్ బాబును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయితే ఆలయ ఈవో సురేష్ బాబు కాణిపాకం ఆలయం లో ప్రతి రోజు జరిగే ప్రత్యేక అభిషేకం టికెట్లు ధరలు 750 నుంచి ఏకంగా5000 పెంచి ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆలయ ఉభయ దార్లు, స్థానికులు,భక్తులు తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ప్రత్యేక అభిషేకం టికెట్లు ధరలు టికెట్లు పెంపుపై ఆలయఈవో సురేష్ బాబుపై శాఖాపరమైన చర్యలులో భాగంగా బదిలీవేటు వేసింది. ఆస్థా నంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ వారి ప్రధాన కార్యక్రమంలో గెజిటెడ్ సూపర్ డెంట్ గా విధు లు నిర్వహిస్తున్న రాణా ప్రతాప్‌ను కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ ఇంచార్జీ ఈవోగా నియమిస్తూ 2022 ఆగస్టు 7 వతేది రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే, రాణా ప్రతాప్ ను తిరిగి కర్నూలు డిప్యూటీ కమిషనర్ గా బదిలీ చేస్తూ ఆస్థానంలో ఎ. వేంకటే శు ను మళ్ళీ రెండోవిడత ఈవోగా నియమి స్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఎ. వెంకటేశు బుధ, గురువారం లలో కాణిపాకం ఆలయ ఈవో భాద్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

కార్తీక దీపోత్సవానికి రండి

- విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతికి టీటీడీ జెఈవో ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి : విశాఖపట్నం ఆర్కే బీచ్ లో నవంబరు 14వ తేదీ టీటీడీ నిర్వహిస్తున్న కార్తీక మహాదీపోత్సవానికి హాజరు కావాలని జెఈవో శ్రీమతి సదా భార్గవి విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానంద సరస్వతిని ఆహ్వానించారు గురువారం ఆమె శారదా పీఠానికి వెళ్ళి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్తీక మహాదీపోత్సవానికి హాజరుకావాలని టీటీడీ తరపున ఆహ్వానించారు. అనంతరం జెఈవో రుషికొండలో టీటీడీ నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించారు. స్వామివారి దర్శనం తరువాత అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందించారు.

రథంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించిన ఆది దంపతులు

- అగస్త్రీశ్వర స్వామి ఆలయంలో మొదటిసారిగా రథోత్సవం



విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని అగస్త్రీశ్వర స్వామి ఆలయంలో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆదిదంపతులు రథంపై కొలువుదీరి భక్తులకు దర్శనం కల్పించారు. అగస్త్రీశ్వర స్వామి ఆలయంలో మొదటిసారిగా రథోత్సవాన్నినిర్వహించారు. గతంలో ముక్కోటి రుద్ర పాద ఉత్సవాలు మూడు రోజులు మాత్రమే నిర్వహించేవారు. అయితే ఈ సంవత్సరం రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు తొమ్మిది రోజులు పాటు నిర్వహిస్తున్నారు. ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహింప నిర్వహిస్తున్నాడు. అందులో భాగంగా శుక్రవారం హర హర మహాదేవ నామ స్మరణలతో తొండవాడ మారుమూలింది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి శివ పర్వతం దర్శించుకుని రథోత్సవములో పాల్గొన్నారు. భక్తులు పరమేశ్వరుని స్మరిస్తూ,రథంను లాగారు. ఈ సందర్భంగా శివునికి వేకువజామునే మేల్కొల్పి నిత్య కైంకర్య చర్యలను చేపట్టారు. సుగంధ పరిమళ ద్రవ్యాలతో శివుని అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి: కమిషనర్ అనుపమ



విశాలాంధ్ర - తిరుపతి: జగనన్న కాలనీల్లో నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలు చేయించేం దుకు సిద్ధం చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అధికారులను ఆదేశించారు. ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్ణయించామని ఈ మేరకు అధికారులు జగనన్న కాలనీలు సందర్శించి పురోగతిని తెలుసుకుని పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి ఆదేశించారని తెలుపుతూ ఈ మేరకు కమిషనర్ శుక్రవారం ఏర్పేడు మండలం చిందేపల్లిలోని జగనన్న కాలనీలో జరుగుతున్న నిర్మాణ పనులను ఇంజినీరింగ్, హౌసింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ మాట్లాడుతూ ప్రతి శనివారం నిర్మాణ పనులను పరిశీలించడం జరుగుతుందని, గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లకు ప్లాస్టింగ్ చేయాలన్నారు. ప్లాస్టింగ్ పూర్తయిన గృహాలకు రంగులు వేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్న సమయంలో కాలనిలో ఎక్కడా నీరు నిలవకుండా కాలువలు తీయించాలన్నారు. అలాగే నిర్మాణ సామాగ్రి తీసుకెళ్లేందుకు రోడ్లు సిద్ధం చేసుకోవాలన్నారు. కమిషనర్ వెంట డి.ఈ. గోమతి, హౌసింగ్, ఇంజినీరింగ్ సిబ్బంది ఉన్నారు.

ఆటో కార్మికుకు ఐక్యంగా ఉండాలి



విశాలాంధ్ర - తిరుపతి: ఆటో కార్మికుకు ఐక్యంగా ఉండాలి ప్రయాణికుల మన్ననలు పొందాలి-ఏఐటీయూసీ స్టాండ్ ప్రారంభం సందర్భంగా రామచంద్రారెడ్డి పిలుపు తిరుచానూరు పంచాయతీ ఆఫీస్ సమీపంలో ఎటిఎం సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ ను సర్పంచ్ రామచంద్రా రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోకార్మికులు ఐక్యంగా ఉండాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి కుటుంబానికి పిల్లలకు టైం కేటాయిచాలి కుటుంభానికి టైం ఇవ్వాలని అదే వృత్తిలో కూడా తాగి బండి నడపకూడదు.డ్రైవింగ్ చేసే టప్పుడు ఖచ్చితంగా యూనిఫామ్ వేసుకో వాలని. ప్రయా ణికు లతో మర్యాదగా మెలగాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చంద్ర్‌గిరి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి. ఎంపీటీసీ లు యోగానంద రెడ్డి.శేఖర్ రెడ్డి..వార్డు సభ్యులు. మునేంద్ర. చంద్రశేఖర్ రెడ్డి.ఆటో నాయకులు షణ్ముగం..బాలు. తిరుమలయ్య. ముండ్లపూడి సర్పంచ్ సూరి.వాసు.ఆటో నాయకులు.యేలు మలై. రమేష్.చినబాబు. క్రాంతి. దినేష్.వెంకటముని .రామ్మూర్తి. మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థకు పునాది మౌలానా అబుల్‌కలామ్‌ఆజాద్

- ఎండబ్ల్యూఎన్‌డబ్ల్యూ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్

విశాలాంధ్ర - గూడూరు : మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా చేపట్టిన విప్లవాత్మక సంస్కరణలు భారత దేశ విద్యా వ్యవస్థకు గట్టి పునాదిగా నిలిచిందని మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్‌వర్క్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో స్వాతంత్ర్య సమర యోధులు, భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతి వేడుకలను మహమ్మదియన్ వెల్ఫేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సదస్సుకు స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎండీ. రవూఫ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న మక్కాలో జన్మించారని, ఆ తరువాత 1890లో ఆయన కుటుంబం భారత దేశం కలకత్తాలో స్థిరపడిందన్నారు. మౌలానా తత్వశాస్త్రం, రేఖా గణితం, బీజా గణితం అభ్యసించి స్వీయ అధ్యయనంతో ఇంగ్లీషు ప్రపంచ చరిత్ర, రాజకీయ శాస్త్రం నేర్చుకున్నారని, గాంధీతో కలిసి 1920 సహాయనిరాకరణ ఉద్యమంతో పాటు అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన త్యాగాలకు గుర్తుగా మౌలానా జన్మదినోత్సవాన్ని భారత ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. లయన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర భారత ప్రభుత్వ ంలో 11 సంవత్సరాలపాటు తొలి విద్యాశాఖ మంత్రిగా పని చేసి దేశానికి తన సేవలందించారని ఐఐటి,యూజిసి లాంటి ప్రఖ్యాత సంస్థలను నెలకొల్పడానికి తీవ్ర కృషి చేశారన్నారు. భారత దేశ విద్యావ్యవస్థకు గట్టి పునాదులు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం 1992లో భారత రత్న బిరుదునిచ్చి గౌరవించిందన్నారు. నెట్ వర్క్ సలహాదారులు అబ్దుల్ రహీం మాట్లాడుతూ మౌలా నా అంటే పండితుడని అర్థం అని ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని ముఖ్యంగా విద్యాభివృద్ధికి అహర్నిశలు పాటు పడ్డారన్నారు. నెట్‌వర్క్ గౌరవ సలహాదారులు మొహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ నెట్ వర్క్ ముఖ్య ఉద్దేశం ఒక్కటే విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత స్థితికి చేర్చాలన్న మంచి ఉద్దేశంతో గత 12 సంవత్సరాల నుండి పనిచేస్తు ందన్నారు. అందులో భాగంగానే మౌలానా అబుల్ కలాం ఆజాద్ 135వ జయంతిని నిర్వహిస్తున్నామ న్నారు. మహమ్మదియన్ వెల్ఫేర్ నెట్ వర్క్ సలహాదారులు మొహమ్మద్ మగ్ధూమ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే దేశ స్వాతంత్రం కోసం దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ఇష్టపడి చదివి ప్రయోజకులై ఉన్నత స్థాయికి చేరి దేశానికి మన సమాజానికి పాటుపడాలన్నారు. అనంతరం ఏఎస్ పేట ప్రధానోపాధ్యా యులు సయ్యద్ అబ్దుల్ హమీద్ రచించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్‌దిపాత్ ఫైండర్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అలాగే వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు నెట్ వర్క్ ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదియన్ వెల్ఫేర్ నెట్ వర్క్ గౌరవ అధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్, సలహాదారులు మగ్ధూమ్, అబ్దుల్ రహీం, ఎండీ. రవూఫ్, ఎండీ. అన్వర్‌బాష, కార్యదర్శి షానవాజ్, అప్సరకరిముల్లా,అహ్మద్,జీలాని,గోల్డ్ నాజర్, బాబు, సాధిక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

రెండు రోజులు భారీ వర్షాలు..

- ప్రజలు అప్రమ త్తంగా ఉండండి : కలెక్టర్

విశాలాంధ్ర - చిత్తూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీ డనం కారణంగా జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందు న వివిధ సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ పేర్కొన్నారు. శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా వివిధ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న కారణంగా వాగులు, వంకలు, చెరువుల వద్ద అప్రమత్తంగా ఉండాలని, నీటి నిల్వ సామర్థ్యం ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ పరిసర ప్రాంతాల్లోని ప్రజల ను అప్రమత్తం చే యాలని సూచించారు. వర్షాల కారణంగా రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య, అగ్ని మాపక శాఖ, ఇరిగేష న్, ఇతర సంబంధిత శాఖల వారు అప్ర మత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తూ ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం, ప్రమా దాలు జరగకుండా క్షేత్ర స్థాయిలో కూడా సమర్థవంతంగా విధులు నిర్వర్తించా లని సూచించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలో గల అధికారులందరూ ప్రధాన కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ఎక్కడా ఎటు వంటి విపత్కర పరి స్థితులు ఎదురైనా సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మం డల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పా టు చేయాలని ఎప్పటికప్పుడు పరిస్థితులను జిల్లా కేంద్రంలో గల కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలన్నారు.

ఉపాధితో రైతులకు, కూలీలకు ఆర్థిక భరోసా

విశాలాంధ్ర - పులిచెర్ల-కల్లూరు: ఉపాధి హామీ పథకంలో రైతులకు, కూలీలకు ఆర్థిక భరోసా చేకూరుతుందని ఉపాధి హామీ పథకం పిడి చంద్రశేఖర్ అన్నారు. పులిచెర్ల లో శుక్రవారం ఎంపీపీ సురేంద్రనాథ్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో పీడి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంతో కూలీలకు 100 రోజులు పని కల్పించడం, రైతులకు పండ్ల తోటల పెంపకానికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువలు ,పొలాలకు రోడ్లు , ప్రభుత్వ భవనాలు నిర్మించడంతో తద్వారా గ్రామాభివృద్ధికి అవకాశం ఏర్పడుతున్నదని అన్నారు. రైతులు కూలీలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడంతో స్థానికంగా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడు తుందని అన్నారు. అనంతరం గత వారం రోజులుగా మండలంలోని 25 గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీ నివేదికలను డి ఆర్ పిలు వివరించారు. ఈ సమావేశంలో ఉపాధి విజిలెన్స్ అధికారిణీ భాగ్యలక్ష్మి, ఎంపీడీవో సుగుణమ్మ, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రాజేంద్ర, ఏపిడి శ్రీనివాసులు, ఎస్ .ఆర్. పి సుబ్బారావు, ఏపీవో షౌకత్ అలీ, ఈసీ కృష్ణ, టి ఏ లు మోహన్ బాబు, మహేంద్ర, దొరై రాజ్, త్రినాథ్, కీర్తి, ప్రజా ప్రతినిధులు ,ఉపాధి సిబ్బంది, కూలీలు, రైతులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నతమైన ఆలోచనలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం నవంబరు 11విద్యతోనే ఉన్నతమైన ఆలోచనలు వస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్వేటినగరం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ విద్య దినోత్సవాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలానా అబ్దుల్ కలాం అజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ విద్య దినోత్స వాన్ని జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. దేశీయ విద్యా వ్యవస్థకు చేసిన సేవ కొరకు భారతరత్న పురస్కారం అందించారని గుర్తు చేశారు. నూతన విద్యా విధానం గురించి తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి 2022 విద్యా సంవత్సరం థీమ్ ప్రకారంగా కోర్సును మార్చడంతో విద్యా వ్యవస్థలో మార్పు అని గుర్తు చేసి, తర్వాత విద్యార్థుల చేత జీవిత కాలంలో ఒకరినైన విద్యావంతునిగా చేస్తానని ప్రతిజ్ఞ చేయిం చారు. ఈకార్యక్రమలలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.బాలసుబ్రమణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సి.ఎన్. లత, బాబు, కార్తీక్, స్వామి శివయ్య, వ ణికందన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో మౌలానా అబ్దుల్‌కలాంఆజాద్‌జయంతి



విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం టిడిపి కార్యాలయంలో శుక్రవారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు దేశ స్వతం త్రంలో పోరాడిన వ్యక్తిగా అభివర్ణించారు సయ్యద్ పర్వేజ్ మండల టిడిపి అధ్యక్షులు జంగయ్య యాదవ్ దేశంలో మొట్టమొదటిసారిగా విద్యా శాఖ మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు నౌషద్, కార్యదర్శి ముజీబ్, దస్తగిరి, నియాజ్, మండల మైనారిటీ అధ్యక్షులు షబ్బీర్, కార్యదర్శి ముసాద్, యాకూబ్, వాసు దేవ రెడ్డి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -పుంగనూరు: పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. స్టేషన్కు వచ్చే ఏ ఫిర్యాదు అయినా సరే ఇ రువర్గాల మధ్య సమన్వయం చేసి పరిష్క రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ గంగిరెడ్డి రూరల్ సీఐ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వనమల దిన్నెలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని వనమలదిన్నె గ్రామ పంచాయతీ పరిధిలో శు క్రవారం రోజున మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది వనమాల దిన్ని గ్రామంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి మండల అధికారులు మండల నాయకులతో కలిసి గడపగడపకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని తెలిపారు సమస్యల పరిష్కారం కోసం ప్రతి సచివాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 20 లక్షల రూపాయలను కేటా యించడం జరిగిందని కులమతాలకు పార్టీలకుఅతీతంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తు న్నామన్నారు గ్రామాల్లో ఎక్కడ వెళ్లిన ప్రజల నుండి గడప గడప కు ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన వస్తున్నదని తెలియజేశారు అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సర కాలంలోనే మా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చడం జరిగిందని ప్రతి ఇంటికి ప్రభుత్వం ద్వారా ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూరుతున్నదని తెలియజేశారు ప్రజలు సైతం ప్రభుత్వానికి అండగా ఉండి రానున్న రోజుల్లో మరెన్నో సంక్షేమ ఫలాలను అందుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్ ఎంపీడీవో రామ్నాథ్ రెడ్డిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రా రెడ్డి యాదవ్ నాయకులు ప్రభాకర్ రెడ్డి జయరాం రెడ్డి రాజశేఖర్ రెడ్డి రమణ ఖాదర్ బాషా సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

చోరీ కేసులో నిందితుడు అరెస్టు

- ఇతర నిందితుల కోసం గాలింపు



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీ శ్రీ నగర్ నందు శ్రీధర్ ఆచారి ఇంటిలో బంగారపు సొత్తు, నగదు చోరీ కేసులో నిందితుడిని అరెస్టు చేసినట్లు శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ భాస్కర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శ్రీ శ్రీ నగర్ నందు శ్రీధర్ ఆచారి ఇంటి నందు కుటుంబ సభ్యులు కాశీయాత్రలో ఉండగా గుర్తు తెలియని దొంగలు ఇంటిలోకి ప్రవేశించి సుమారు 144 గ్రాముల బంగారు నగలు, బ్యాంకు నుండి తీసుకున్న లోన్ అమౌంట్ లో మిగిలి ఉన్న 4 లక్షల రూపాయల నగదును అపహరించుకొని వెళ్ళడం జరిగిందన్నారు. ఈ ఘటన పై శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ భాస్కరనాయక్ క్రైమ్ నెం. 143/2022 యు/ఎస్ 457, 380 ఐపిసి కేసుగా నమోదు చేసి, ఇందులో సంబంధపడిన పాతనేరస్తుడు వి.వెంకటేష్ ను శుక్రవారం శ్రీకాళహస్తి ఆర్టిసి బస్ స్టాండ్ వద్ద అదుపులోకి తీసుకుని అతనివద్ద నుంచి సుమారు 115 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన డబ్బును తనతో పాటు దొంగతనానికి వచ్చిన కృష్ణ యిద్దరు పంచుకుని ఖర్చు చేశారని తెలిపారు. మిగిలిన నగలు, డబ్బు పరారీలో ఉన్న కృష్ణ దగ్గర ఉన్నాయని తెలిపారు. పరారీలో ఉన్న ముద్దాయి కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడమైనదని, అరెస్టు చేసిన ముద్దాయిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. మిగిలిని ముద్దాయిని కూడా త్వరలో అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ప్రజలు దూరప్రయా ణాలకు వెళ తున్నప్పుడు పోలీస్ ఎల్ హెచ్ఎంఎస్ ను ఉపయోగించుకోవాలసిందిగా సూచించారు.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వని

మోడీ ...గోబ్యాక్

- నల్ల బ్యాడ్జీలతో సిపిఐ నిరసన

విశాలాంధ్ర - చిత్తూరు: భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ మహా నగరానికి వస్తున్న సందర్భంగా వామపక్ష పార్టీల పార్టీ పిలుపు మేరకు చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ చిత్తూరు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్ల కార్డులు చేతబట్టి ఏపీకి ప్రత్యేకహెూదాఇవ్వని,విభజనహామీచట్టాలను అమలు చేయని, వెనుకబడిన రాయలసీమ, కోస్తాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయని, విశాఖలో రైల్వే జోన్ హెూదా కల్పించని,"నరేంద్రమోడీగోబ్యాక్" "గో బ్యాక్" నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం సిపిఐ నగర కార్యదర్శి విసీ గోపీనాథ్‌నాయకత్వంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు, మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఏ పీ కి ఇచ్చిన ప్రత్యేక హెూదా, యువజన హామీ చట్టాలను హామీలను నెరవేర్చకుండా 5 కోట్ల మంది తెలుగు ప్రజలను దగా, వంచన, మోసంచేసి ఏ మొఖం పెట్టుకొని మోడీ విశాఖ నగరానికి వస్తున్నారని ఎద్దేవా చేశారు. మోడీ ప్రభుత్వం అధికారులకు వచ్చిన ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఎల్ఐసి, రైల్వే, విమాన యానం, ఓడరేవులు , బొగ్గు గనులు, చివరికి రక్షణ శాఖ కూడా ప్రైవేట్ పరం చేస్తూ ఆదానీ, అంబానీ లకు ఊడిగం చేస్తూ దేశాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్రంలో రెండు రోజులు పర్యటన సందర్భంగా విచ్చేసిన మోడీ బహిరంగ సభలోనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక హెూదా ఇవ్వా లని, వెనుకబడిన రాయలసీమ కోస్తా జిల్లాలకుప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, విభజన హామీ చట్టాలను నెరవే ర్చాలని, 32 మంది ప్రాణ త్యాగాలు చేసి ఆశువులు బాసి సాధించుకొని లాభాల బాటలో పయనిస్తు న్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ని ప్రైవేటుపరం చేయడానికి ఆపాలని, విశాఖ మహా నగరానికి రైల్వే జోన్ హెూదా తదితర డిమాండ్లను కల్పించే విధంగా మోడీ అధికారంలో ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు నగర కార్యదర్శి వి సి గోపీనాథ్ సత్యమూర్తి ,మార్ కొండ య్య,రఘు, విజయగౌరీ,జమీలాభి,సంగీతంగుర్రప్ప,మునుస్వామి,డేవిడ్,నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు

ఈ ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే సాధ్యం: ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: కులాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం పద్మావతీపురం పంచాయతీలో గడప గడప మహా పాదయాత్ర కార్యక్ర మాన్ని నిర్వహించారు. తుపాను హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా ఎంపీపీ మోహిత్ రెడ్డి జోరువాన లోనూ ఇంటింటికి పర్యటించారు. ఏదేని సమస్యలు ఉన్నాయా అంటూ ఆరా తీశారు. మీకు ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ వాకబు చేశారు. ప్రభుత్వం పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వంటి నాయకులు సమాజానికి అత్యంత ఆవస్యమని పేర్కొ న్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచి భరోసా కల్పించారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పనితీరును ప్రశంసించిన ప్రజలకు ఎంపీపీ మోహిత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మీ ఆదరణ ఇలానే కొనసాగాలని వారిని కోరారు.అంతకుముందు మహా పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. పూలు వర్షం కురిపించారు. హారతులు పడుతూ.. పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ప్రభుత్వ పథకాల అమలులో చోటుచేసుకున్న అవాంత రాలను ఎంపీపీ మోహిత్ రెడ్డి ఎంపిడిఓ వెంకట నారాయణతో మాట్లాడి అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేశారు. ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ.. మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ గరికపాటి జ్యోతి రాజేంద్ర, ఉప సర్పంచ్ రాజ్యలక్ష్మి, డివిజన్ అధ్యక్షులు మహీదర్ రెడ్డి,ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ గణపతి నాయుడు, మార్కెట్ యార్డ్ చైర్మెన్ శ్రీ విద్యా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు



విశాలాంధ్ర- పలమనేరు : శ్రీ దాస శ్రేష్ట కనకదాసు జయంతి వేడుకలు పలమనేరులో శుక్రవారం ఘనంగా జరిగాయి. పలమనేరు నియోజకవర్గ కురభ కులస్తుల ఆధ్వర్యంలో పట్టణ సమీపంలోని నాగమంగళం వద్ద ఏర్పాటుచేసిన కనకదాసు విగ్రహానికి భారీగా పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుబ్ర హ్మణ్యం గౌడు, ఎల్.ఐ.సి.సురేష్,ఎస్.నారాయణ,జి.గోపాల్ గౌడు, చం ద్రప్ప, వెంకట్రామ గౌడు, శేషు,శివ, వెంకటేష్ గౌడు లతో పాటు నియోజ కవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కురబ కులస్తులు హాజరయ్యారు.

రైతులకు శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర- పలమనేరు : జిల్లా వనరుల కేంద్రం చిత్తూరు ఆత్మ వారి సౌజ న్యంతో పలమనేరు మండలం లోని కూర్మాయి రైతు భరోసా కేంద్రం నందు రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా డిడిఏ గోపాల్ హాజరై మాట్లాడుతూ... రైతు భరోసా కేంద్రంలో రైతులకు వరి వేరుశెనగ పంటలలో యాజమాన్య పద్ధతులు భూసార పరీక్షలు సమగ్ర ఎరువుల యాజ మాన్యం పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రమణమ్మ వరి పొలాలను సందర్శించి వారు వేసిన 9 రకాల వరి వంగడాలను పరిశీలించారు.వారు ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వరి రకాలను రత్న జోడి, కాలపాటి, బహు రూపి, కోతాంబరి, కొంతాబరి,చిట్టి ముత్యాలు, బై రెడ్లు, కుజ్జ పటారీ,మొదలైనవి పండించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏవో సంధ్యా, సర్పంచ్ చెంగమ్మ జగన్మోహన్ రెడ్డి,రైతు భరోసా కేంద్రం సిబ్బంది,స్పందన,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో మధర్ థెరిసా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- గంగవరం: మండలంలోని మదర్ థెరిసా విద్యార్థులు డిగ్రీ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు.నవంబరు 10డవతేదీ న వెలువడిన మొదటి సంవత్సరం డిగ్రీ ఫలితాల్లో కళాశాలకు చెందిన బీఎస్సీ లో సందీప్ రెడ్డి 9.63, గాయత్రి 9.47, నందినీ 9.39,కుసుమ 9.36, బీసీఏ బృహని 8.8,బీ బీ ఏలో జ్యోతి9.1 వీరు ఎస్ వీ యూ యువర్సిటీ పరిధిలో తప్పర్లుగా నిలిచి నట్లు తెలిపారు. బీబీ ఏ,బీసీఏ, బీఎస్ సీలో 171 డిస్టిన్ లో166మంది ప్రధమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రతిభను కనబరి చినవిద్యార్థులనుకళాశాలయాజమాన్యం రవీంద్ర బాబు సునీల్,రాజేంద్ర రెడ్డి, మధుసూదన్ అభినందించారు.

జగనన్న ఇల్లు పేదలందరికీ కన్నీళ్ల..

12 నుండి జగనన్న ఇళ్ళు - పేదలకు కన్నీళ్లు, పై ప్రజల్లోకి "జనసేన..

విశాలాంధ్ర - తిరుపతి: వైకాపా ప్రభుత్వం పాలనలోకి వచ్చేందుకు నవరత్నాలను నెరవేరుస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, అందులోని (జగనన్న ఇళ్ళు) తో ప్రతిఒక్క పేదవాడి కలను నెరవేరుస్తామని మాట చెప్పి నేడు అదొక స్కాం గా భూకంభకోణం కొనసాగిస్తున్నారని , దీనిపై నవంబర్ 12,13,14 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి భూకుంభకోణం , మోసాలపై అన్ని సోషల్ మీడియాలలో ప్లే కార్డులతో ప్రసారం జరిగేలా ఫ్యాన్ పార్టీ పాలనలోని బండారాన్ని బయటపెడతామని, జనసేన పార్టీ నేతలు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ , తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ , పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, ఆకేపాటి సుభాషిని, కీర్తన, లక్ష్మీ , ఆనంద్, డా.బాబు, కృష్ణయ్య , పార్టీ తదితరులు వెల్లడించారు.ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడి యాతో వీరు మాట్లాడుతూ జగనన్న ఇల్లు నక్సలైట్లు , దారిదోపిడిదారుల కు నివాసాలుగా తయార య్యాయన్నారు, వైకాపా ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారుడి ఖాతాలో రెండు లక్షల లోపు ధనాన్ని వేస్తామని వాలంటీర్ల ద్వారా బ్యాంకులలో ఖాతాలను ఓపెన్ చేశారని , కానీ అందులో అమౌంట్ పడలేదని.ఇది వైకాపా ఖాతాకు చేరుతున్నదేమోనని అనుమానం వ్యక్తం చేశారు. జగనన్న మోసాన్ని ఎడగట్టె కోణంలో.మూడు రోజుల పాటు జనసేన పార్టీ ప్రజల్లోకెళుతున్నదని పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ఈ భూ కుంభకోణంపై స్పందించి జనసేన వెంట నడవాలని వారు కోరారు.

టిడిపి మాజీ సర్పంచ్ వైఎస్సార్సీపీలో చేరిక



విశాలాంధ్ర - తిరుపతి: మండలంలోని తుంబ గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి నేత అయిన రాజేంద్రన్ శుక్రవారం వైకా పాతీర్థం పుచ్చుకున్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు ఆధ్వ ర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం ఈచనేరుపల్లి సచివాలయం పరిధిలోని తుంబ గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులు అధికారులతో కలిసి గ్రామంలో పర్యటిం చారు .అనంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన రాజేంద్రన్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పట్ల ఆకర్షితులై వైకాపాలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి నాయకులుసుధాకర్‌రెడ్డి,మంజునాథ్ ,హేమచంద్ర ,చాను, ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

టిటిడిలో రజకుల సమస్యలపై అధ్యయనం చేస్తాం

- రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్నకు టీటీడీ ఈవో ధర్మారెడ్డి హామీ

విశాలాంధ్ర- తిరుపతి: టీటీడీలో రజకుల సమస్యకు శాశ్వత పరిష్కారం చెప్పే విధంగా అధ్య యనం చేయనున్నట్లు టిటిడి ఈవో ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్ రజక సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌కు హామీ ఇచ్చారు. శుక్రవారం తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలో టిటిడిఈఓ ధర్మారెడ్డి జే ఈ ఓ లు వీర బ్రహ్మం సదా భార్గవి లతో మీ సాల రంగన్న ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ ఎండి మల్లికార్జునరావు రజకుల సమ స్యలపై సమగ్రంగా చర్చించారు .ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశం మేరకు టీటీడీలో రజకులకు న్యాయం చేసేందుకు వచ్చానని తెలిపారు. టీటీడీలో నాయి బ్రాహ్మణుల కళ్యాణకట్ట తరహాలో రజకులకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా రజకులకు న్యాయం చేయడంతో పాటు భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టీటీడీకి ఒక పటిష్టమైన వ్యవస్థను నిర్మాణం చేసినట్లు ఉంటుందని వివరించారు. ఈవో ధర్మారెడ్డి స్పం దిస్తూ టిటిడి పెద్ద సంస్థని ఎటువంటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవడమే తమకు ముఖ్యమని రజకుల సమస్య పరిష్కారానికి, ప్రత్యేకమైన వ్యవస్థ ఏర్పాటుకు అధ్యయనం చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు రాజమండ్రి దుర్గారావు, కొత్తపల్లి శ్రీనివాసులు ,రజక ఉద్యోగ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్రపాకం చంగల్ రాయన్ , బొమ్మగుం ట దాము,అంకాలపరమేశ్వరిఆలయమాజీచైర్మన్మున్నూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

విశాలాంధ్ర -కార్వేటినగరం: మండలంలోని ఆర్కేవీబీ పేట పంచాయతీ ఇందిరా కాలనీలో తాగు నీటి మోటార్ కాలిపోవడంతో తాగునీటి సమస్యపై కొందరు గోరంత సమస్యను కొండంతగా చూపిస్తూ దుష్ప్ర చారం చేస్తున్నారని, గ్రామపంచాయతీ పాలక వర్గం శుక్రవారం వివరంగా ఖండించరు. బుధవారం తాగునీటి సమస్య ఉందని తెలిసిన వెంటనే, బోరు మోటర్లను మరమతలకు పంపిం చడం జరిగిందన్నారు. తాగునీటి సమస్యలు లేకుండా గ్రామానికి పక్కనే ఉన్న రైతు బోరరు నుండి హెచ్‌ఓ పైపుల ద్వారా తాగునీరు అందించడం జరిగిందన్నారు. గురువారం ట్యాంకర్ల ద్వారా గ్రామస్తులకు తాగు నీరు అందించ మన్నారు. పంచాయతీ గ్రామ సమస్యలపై స్పంది స్పందించడం జరుగుతుందని, గ్రామ పంచాయతీపై దుష్ప్రచారంచేసేవారిపైచర్యలుచేపడుతామనిపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పేర్కొన్నారు.

సత్వర న్యాయమే జాతీయ లోక్‌ఆదాలత్ లక్ష్యం.

- సత్యవేడు ఇంచార్జ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

విశాలాంధ్ర- సత్యవేడు: సత్వర న్యాయమే జాతీయ లోక్‌అదాలత్ లక్ష్యమని శ్రీకాళహస్తి ప్రిన్సిపాల్ జూని యర్ సివిల్ జడ్జి,సత్యవేడు ఇంచార్జ్ న్యాయమూర్తి రాఘవేంద్ర అన్నారు. నవంబర్ 12వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం జరుగుతుందన్నారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సివిల్,క్రిమినల్ కేసులతోపాటు ఇతర నష్టపరిహారపు కేసులను కూడా లోక్ అదాలత్లో పరిష్కరించుకోవచ్చని ఆయన చెప్పారు.ఇదేగాక ఈ కోర్టు పరిధిలో ఉన్న బ్యాంకు,బిఎస్ఎన్ఎల్,రెవెన్యూ,తదితర శాఖలకు సంబంధించిన కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి లోక అదాలత్ చక్కటి వేదిక అన్నారు.లోక ఆదాలత్లో వెలువడే తీర్పులు అప్పిల్ చేయడానికి వీలు ఉండదు అన్నారు.

నాయుని కృష్ణమూర్తి జయంతి సభ

విశాలాంధ్ర - తిరుపతి: నేడు 5 గం. లకు తిరుపతి చక్రీహెూటల్ (లక్ష్మీపురం సర్కిల్) సమావేశమం దిరంలో నాయుని కృష్ణమూర్తి జయంతి సభ జరుగుతుంది. సాహితీ మి త్రులు నిర్వహిస్తున్న ఈ సాహిత్య సభకు ప్రముఖ రచయిత డా. మౌని అధ్యక్షత వహిస్తారు. సాహిత్యకారులుజి వేమూరి సత్యనా రాయణ రాజారాం మోహన్ రావు వక్తలు. జయంతి కానుకగ - కన్యాశుల్కం నాటకం మేధావుల పరామర్శ అను పుస్తకాన్ని జె. దుర్గాప్రసాద్ ఆవిష్కరిస్తారు. కార్యక్రమంలో పాల్గొనమని భాషాభిమానులు, పుస్తక

యువతరం సేవా సమితికి ప్రాణదాత పురస్కారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : యువతరం సేవా సమితి, శ్రీకాళహస్తి వారు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను ప్రాణదాత పురస్కారం లభించింది. గుంతకల్ చెందిన రెడ్ డ్రాప్ సంస్థ వారు తెలుగు రాష్ట్రాల ప్రాణ దాత సేవా పురస్కారాలకు మన యువతరం సేవా సమితి శ్రీకాళహస్తి వారిని ఎంపిక చేశారు. యువతరం సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రాణ దాత పురస్కారంకు ఎంపికచేసి శుక్రవారం గుంతకల్ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ భారతి, మున్సిపల్ కమిషనర్‌శేసన్న,గుంతకల్‌డిఎస్పి.నరసింగఅప్పా చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగాయువతరం సేవాసమితి, శ్రీకాళహస్తి వారు మాట్లాడుతూ ఇది మన అందరి విజయంగా భావిస్తూ ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు. ఈ అవార్డ్ యువతరం సేవా సమితిసభ్యులకుఅంకితంచేస్తున్నట్లుతెలిపారు.అలాగే రెడ్ డ్రాప్ సంస్థ వారికీ ధన్యవాదాలు తెలిపారు.

పశు వైద్యశాల ఆధునీకరణ

విశాలాంధ్ర -పాలసముద్రం : మండలంలోని గంగమాంబ పురంలోనీ పశు వైద్యశాలలో నూతనంగా ఏర్పా టుచేసిన షెడ్డును ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈ దేశానికి రైతులు వెన్నుముక లాంటి వారిని అలాంటి రైతులు ఇక్కడ చుట్టుపక్కల ఎక్కువ శాతం పాడి పరిశ్రమపై ఆధారపడి బతుకుతున్నారని ఇక్కడ ఉన్న పశు వైద్యశాలకు వైద్యం కోసం పశువులను తీసుకొస్తుంటారని వారి సౌకర్యార్థం నూతనంగా షర్టు నిర్మించామని ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా రైతులకు అందుబాటులో మొబైల్ సర్వీసులు కూడా మన ప్రభుత్వం తీసుకు వచ్చిందని వీటిని ఉపయోగిం చుకొని రైతులు మరింత మెరుగుపడాలనేది మన ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విద్యాదినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టేకు మండలో భారతరత్న అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని జాతీ య విద్యాదినోత్సవంగా జరుపు కున్నారు. ఈసందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పాఠశాల ప్రధానో పాధ్యాయులు అబ్దుల్ సుభాన్ పూలమాలవేసి నివాళులు అర్పిం చారు.ఉపాధ్యాయులు రవిచంద్రారెడ్డి ,షంషీర్ ఖాన్‌లు మాట్లాడుతూదేశం గర్వించదగ్గ స్వతంత్ర పోరాట యోధుడు,విద్యావేత్త, బహుభాషా కోవి దుడు అయిన ఆజాద్ మణస్వాతంత్ర భారతావనికి మొదటి విద్యాశాఖా మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ పటిష్ఠపరిచారనీ,అనేక విశ్వవిద్యాలయాల స్థాపనకు కృషి చేశా రని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంచి,వ్యాసరచన,వక్తృత్వ పోటీలు నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు వేణురెడ్డి,వెంకటస్వామి,జయప్రకాష్,మోహన్ రెడ్డి,కుసుమకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్ తెరిసా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర- పలమనేరు : నవంబర్ 10వ తేదీన విడుదలైన ఎస్వీ యూనివ ర్సిటీ మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో మదర్ తెరిసా కళాశాల విద్యా ర్థులు బీఎస్సీ నందు సందీప్ రెడ్డి9.63 గాయత్రి 9.47 నందిని9.39 కుసుమ 9.36 బి సి ఎ నందు బృహిణి 8.8 బి బి ఏ నందు జ్యోతి(9.1) దీప్తి(8.9) జిఎస్ జిపిఎ సాధించి ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో టాపర్స్‌గా నిలిచారు. బి ఎస్ సి బి సి ఏ బి బి ఏ, బీకాం.నందు171 డిస్టిక్షన్ 166 ప్రధమ శ్రేణి యందు ఉత్తీతులైనట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన రావు తెలిపారు. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థినీ విద్యార్థులను అధ్యాపకులను కరస్పాండెంట్ ఎం రవీంద్రబాబు, చైర్మన్ ఎంఆర్ సునీల్, అక్కడ మీకు డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు

మరో రెండు రోజులు భారీ వర్షాలు

- బంగాళాఖాతం సముద్రం లోకి మత్స్యకారులు వెళ్ల రాదు
- కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ : 0877-2236004 : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేటింగ్ సెంటర్ నుండి వచ్చిన సందేశం ప్రకారం ఈనెల 11 నుండి 12 వరకు రుతు పవనాల ప్రభావం తీవ్రంగా ఉండ బోతున్నందున బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనీ కోస్తా తీర ప్రాంతాల ప్రజలు మరియు రాయలసీమ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రం లోకి చేపల వేటకు వెళ్ళ రాదని తిరుపతి కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ : 0877-2236004 ఏర్పాటు చేసి 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందికి డ్యూటీలు వేశామని జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని లైన్ డిపార్ట్మెంట్లు జిల్లాలోని తీర ప్రాంత మండలాలు తడ, సూళ్లూరు పేట, వాకాడు, కోట, చిల్లకూరు మండలాల్లో ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధికారులు అందరు అందుబాటులో ఉండాలని అన్నారు. మానవ మరియు పశు ప్రాణనష్టం ఇతర నష్టాలను నివారించడానికి పోలీస్, రవాణా, టెలికమ్యూనికేషన్స్, పవర్, వైద్య, డ్రింకింగ్ వాటర్,ఫైర్ శాఖ మొదలైన అత్యవ సర సేవల అధికారులు ఎలాంటి సంఘటననైనా ఎదుర్కోవ డానికి పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని 24గంటలు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూంలుమండలాల్లో ఏర్పాటు చేసుకునివిధులు సిబ్బందికి కేటాయించి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

సింగిల్‌విండో కార్యాలయ నూతన భవనం ప్రారంభం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపుగు న్నేరి ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి కేంద్రానికి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా నిర్మించిన భవనాన్ని స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ఎంతో కాలంగా అద్దెభ వనంలో నిర్వహిస్తున్న పీఏసీఎస్ కార్యాలయానికి సొంత భవనం నిర్మించడం తనకు ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఈకా ర్యక్రమంలో కాపుగున్నేరి పీఏసీఎస్ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదనరెడ్డి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

దేశ సేవలో యువత భాగస్వాములు కావాలి

- గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

మహిళా సాధికారతకే పెద్దపీట - ప్రపంచంలో సూపర్ పవర్‌గా భారత్
ఘనంగా మహిళావర్శిటీ స్నాతకోత్సవం -1902 మందికి డిగ్రీలు ప్రధానం
108 మందికి బంగారు పథకాలు - ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి పద్మజారెడ్డికి గౌరవడాక్టరేట్

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విశ్వవిద్యాలయాల నుంచి డిగ్రీలు పొందిన విద్యార్థులు, యువత దేశ సేవలో బాగస్వాములు కావాలని విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ పిలుపునిచ్చారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం 19, 20వ స్నాతకోత్సవాలను వర్శిటీలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి కుల పతి హోదాలో అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ అతిత్వరలోనే ప్రపంచంలో సూపర్ పవర్‌గా ఎదగనున్నదని ఆకాంక్షించారు. భారతదేశ ఉన్నత విద్యా వ్యవస్థ ప్రపంచంలో రెండవ అతి పెద్దదిగా ఉందని, అత్యాధునిక పరిజ్ఞానం, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ శక్తిని అందించడం విశ్వవిద్యాల యాల లక్ష్యం కావాలనిసూచించారు. మహిళా వర్శిటీ విద్య, పరిశోధనా రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించిందని తెలిపారు. మారు తున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యాసంస్థలు మెరుగైన విద్యా విజ్ఞానాన్ని అందించడానికి కృషి చేయాలన్నారు. పాఠ్య, పరిశోధనలు నిరంతరం జరగాలని, అప్పుడే ఉన్నత విద్య సమర్థవంతంగా రాణించగలుగుతుందని తెలిపారు. ఉమ్మడి బోధన, వర్చువల్ లెర్నింగ్, ఉపన్యాసాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా విద్యా సంస్థల మధ్య విజ్ఞానాన్ని పంచుకోవాలని, అధ్యాపకులు కొత్త పద్ధతులలో బోధనలకు సన్నద్ధం కావాలని పిలుపుని చ్చారు. మహిళా విద్యార్థులకు దేశ నిర్మాణ కర్తలుగా శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ఉందని కొనియాడారు. ఎన్ఈపి - 2020లో విద్యార్థులలో సామర్థ్యాలను మెరుగు పరచడానికి, వంద శాతం విద్యార్థులు పాఠశాలల్లో నమోదుకు అవకాశం వంటి చట్టాలు ఉన్నాయని వివరించారు. ఈ విశ్వవిద్యాలయం భారతీయ ఉన్నత విద్యా సంస్థలలో 24 వ స్థానంలో నిలిచినందుకు, 2021-22 ఫార్మసీ విభాగంలో 42 వ ర్యాంకును సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవం జరుపుకుంటున్న సమయ ంలో స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాలని సూచిం చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ లో విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి బాహ్య ప్రపంచంలోకి వెళుతున్న యువత స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంతకముదు ముఖ్య అతిథి, స్నాతకోత్సవం గౌరవ డాక్టరేట్ గ్రహీత, ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం పద్మాజా రెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, అంకిత భావంతో చేసే పనలలో విజయం ఉంటుందని చెప్పారు. తాను 6 సంవత్సరాల వయస్సులోనే కూచిపూడి నేర్చుకుని 50 సంవత్సరాలుగా వంద దేశాలకుపైగా 3000 కార్యక్రమాలు చేపట్టానని, ప్రణవ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ సంస్థ ద్వారా వేలాదిమందికి నాట్యంలో శిక్షణ అందించానని పేర్కొన్నారు. నాట్యం అంటే తనకు ప్రాణమని తెలిపారు. శాస్త్రీయ నాట్య రంగంలో కృషి, పట్టుదలతో పయనించడం వల్లే ఎన్నో సవాళ్ళను అధిగమించి జాతీయ అంతర్జాతీయ వేదికల మీద ప్రదర్శనలు ఇచ్చే అవకాశం లభించిందన్నారు. విద్యార్థులు అంతే పట్టుదలతో సమాజంలో, సమాజ సేవలో రాణించాలని పిలుపునిచ్చారు. ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున వర్శిటీ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం. మమత, గవర్నర్ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఆర్ పి సిసోడియా, డీన్లు, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, అధ్యాపకులు, పిఆర్ఓ డాక్టర్ శ్రీరజనీ తదితరులు పాల్గొన్నారు.

పద్మజా రెడ్డికి గౌరవ డాక్టరేట్: స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత శాస్త్రీయ నృత్యకారిణి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం పద్మజా రెడ్డికి స్నాతకోత్సవంలో భాగంగా విశ్వవిద్యాలయం కులపతి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తన చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ అందజేశారు.

1,902 మందికి డిగ్రీలు ప్రధానం: స్నాతకోత్సవంలో భాగంగా 2020, 2021 విద్యాసంవత్సరాలలో వర్శిటీ పరిధిలో యూజీ, పీజీ, ఎంఫిల్, పీహెచ్ డి కోర్సులు పూర్తి చేసిన 1,902 మంది విద్యార్థులకు విశ్వవిద్యా లయం కులపతి, రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పట్టాలు ప్రధా నం చేశారు. ఇందులో ఇన్ పర్సన్ ద్వారా 988 మంది, ఇన్ ఆబ్సెన్షియా ద్వారా 610 మంది, ఇన్ అడ్వాన్సు ద్వారా 304 మంది డిగ్రీలు అందుకున్నారు. మ్యూజిక్ అండ్ డాన్స్ విభాగంలో పిహెచ్ డి పూర్తి చేసిన ఎన్ఆర్ఐ ఆముక్తమాల్యద సుస్మ ఈ స్నాతకోత్సవంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా డాక్టరేట్ డిగ్రీ అందుకున్నారు.

108 మందికి బంగారు పథకాలు: విశ్వవిద్యాలయం పరిధిలో 2020, 2021 విద్యాసంవత్సరాలలో వివిధ విభాగాల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన 108 మంది విద్యార్థులకు బంగారు పథకాలు, 23 మందికి బుక్ ప్రైజస్, 5 మందికి క్యాస్ ప్రైజ్ లను గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తన చేతుల మీదుగా బహూకరించారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

మహానుభావుడు మౌలానాఅబుల్‌కలాంఆజాద్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : మహానుభావుడు మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ అని గూడూరు నియోజకరవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి స్టేడియంలో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో వైసీపీ మైనారిటీ నాయకులు, క్రీడాకారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట యోధుడు, భారతదేశ విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదిన వేడుక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ మహానుభావుడు భారతదేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని గూడూరు పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వైసీపీ మైనారిటీ నాయకులు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గూడూరు శాసనసభ్యులు వరప్రసాదరావు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పక్షపాతి అన్నారు. గూడూరుకి ఎంతోమంది శాసనసభ్యులు అయినప్పటికీ మా నాయకుల విగ్రహాలు ఏర్పాటుచేసిన ప్రజా ప్రతినిధులు ఎవరూ లేరన్నారు. అడగగానే జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే, బాబు జగజీవన్ రామ్, మదర్ థెరీసా, మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహాలను ఏర్పాటు చేసిన ఘనత డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావుకి మాత్రమే దక్కుతుం దన్నారు. గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దశరథ రామారావు, మున్సిపల్ కమిషనర్ తోట సాయినాథ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, ముస్లిం నాయకులు అజీజ్ ఖాన్, అల్తాఫ్ భాయి, బత్తిని విజయ్ కుమార్, తూపిల్లి లక్ష్మి, భాస్కర్ గౌడ్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీలో వరి విత్తనాలు : ఏడీ



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని రైతులకు సబ్సిడీలో వరి విత్తనాలు అందిస్తున్నట్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గోపీ నాయక్ తెలిపారు. గూడూరు మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలి సభ్యులు ఇందుకూరి జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో వ్యవసాయానికి సంబం ధించి పలు విషయాలు చర్చించారు. ఈ సీజన్‌లో రైతులకు కేజీ కి రూ.5 రాయితీతో వరి విత్త నాలైన ఎన్ఎల్ఆర్ 34449, బిపిటి - 5204, ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలు ను ఆర్బికేలు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మూడు రోజులపాటు అధిక వర్షాలు ఉన్నాయని, రైతులు నారు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రైతులు త్వరితగతిన ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గూడూరు వి. రమేష్, టెక్నికల్ వ్యవసాయ అధికారి చెంచు రెడ్డి, వ్యవసాయ సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మోసాలు వెలికి తీస్తాం

-జనసేన నాయకురాలు వినుత కోటా



విశాలాంధ్ర- తొట్టంబేడు: జగనన్న కాలనీల్లో జరిగిన మోసాలను వెలికి తీస్తామని జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణం చెన్నై రోడ్డులో గల జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జన సేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ నెల 12, 13, 14వ తేదీల్లో 'జగనన్న ఇళ్లు... పేదల కన్నీళ్లు' అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 12న శ్రీ కాళహస్తి నియోజకవర్గ పరిధిలోని టిడ్కో ఇళ్ల వద్ద, 13,14వ తేదీల్లో జగనన్న కాలనీల వద్ద 'జగనన్న ఇళ్లు... పేదల కన్నీళ్లు' కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అన్యాయం జరిగిన లబ్ధిదారులు ఆ సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని వినుత కోరారు. గతంలో పేదలకు ఇళ్ల స్థలాల కొరకు కొనుగోలు చేసిన భూముల్లో ప్రభుత్వ, ప్రజల సొమ్ము దుర్వినియోగం చేశారని ఆమె ఆరోపించారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీల్లో మోసాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీల్లో తీసిన ఫోటోలు, వీడియోలను జగనన్న మోసం హ్యాష్ ట్యాగ్ ద్వారా సోషల్ మీడియాలో పోస్టు చేసి ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. కావున నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు రవికుమార్ రెడ్డి, మణికంత, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మ కు పూజలు..

- పూజల్లో పాల్గొన్న పులివర్తి సుధా రెడ్డి



విశాలాంధ్ర- చంద్రగిరి: చంద్రగిరి మండలం ఐతే పల్లి గ్రామంలో వెలిసిన ముత్యాలమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో విశేషంగా పూజలు నిర్వ హించారు. శాస్త్రోక్తంగా పూజలు అమ్మవారి ఆలయంలోలోకకళ్యా ణార్థం హోమాన్ని నిర్మించారు. ము త్యాలమ్మ ఆల యంలో జరుగుతున్న పూజలకు తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి విచ్చేశారు. ఆమెకు చంద్రగిరి టిడిపి నాయకులు స్వాగతం పలి కారు. ముత్యాలమ్మఆలయంలోపులివర్తిసుధారెడ్డిదీ పదూపనైవేద్యాలుసమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న పెయింటర్

విశాలాంధ్ర- చంద్రగిరి: అతనికి ఏమి కష్టం వచ్చిందో ఏమో తెలియదు... పెయింట్ పని చేసుకుంటూ ఒంటరిగా జీవనం సాగించేవాడు. తన భార్య కువైట్ లో ఉందంటూ చెప్పుకునే వాడు. అందరితో సంతోషంగా ఉండే వాడు. ఏం జరిగిందో ఏమో తెలియదు. ఇంటిలో గడియ పెట్టుకుని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు.. పోలీ సుల కథనం మీదకు వివరాలు ఇలా ఉన్నాయి... చంద్రగిరి పాతపేట కసాయి వీధులో ఆదినా రాయణ రెడ్డి ఇంట్లో బాడుగకు ఉంటున్న ధనుంజయ రాజు ఎవరికి తెలియకుండా,తలుపు మూసుకుని, గడియ పెట్టుకుని ఫ్యాన్ కు ఉరి వేసుకున్నట్లు భవన యజమాని ఆదినారా యణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృత దేహాన్ని శవ పరీక్షల నిమిత్తం ఎస్ వి మెడికల్ కళాశాలకు తరలించారు. మృతిని బంధువులకు సమాచారం అందించారు.

శ్రీగూడూరు సీనియర్ సివిల్ జడ్జివారికోర్టులో

I A. No : 75/2019

OS.No : 66/2013

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గూడూరు రెప్రెజెంటెడ్‌బైచీఫ్‌మేనేజర్- పిటీషనరు

Vs

గుడపాటిమధుప్రసాద్- రెస్పాండెంట్స్

టు :
శ్రీ గుడపాటి మధు ప్రసాద్
S/o వెంకటప్పయ్య
3-7-52, శాంతినగర్, గూడూరు టౌన్
గూడూరు (మం), తిరుపతి(జిల్లా).

పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇవ్వబడిన నోటీసు

పై పిటీషనర్ ఫైనల్ డిక్రీ పాస్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేసి ఉన్నందున పై రెస్పాండెంట్ నోటీసు నిమిత్తం పై కేసును తేదీ 22/11/2022 కి వాయిదా వేసి ఉన్నారు. కావున రెస్పాం డెంట్ అయిన మీరు 22-11-2022 తేదీన ఉదయం 10-30 నిమిషాలకు పైకోర్టు ఎదుట స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను. లేని యెడలపై కోర్టువారు మీ పరోక్షమున విచారించి తగు నిర్ణయం తీసుకొనుదురు.

కె. వెంకట కృష్ణయ్య
పిటీషనరు తరపున న్యాయవాది
సెల్ నెం. 9440113977
గూడూరు

శిలాఫలకంలో ఎంపీ గురుమూర్తి పేరు మాయం

- దళిత సంఘాల అసంతృప్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శిలాఫలకంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి లేక పోవడం దళిత సంఘాలను అసంతృప్తికి గురి చేసింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద కాపుగున్నేరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయానికి నూతన భవనం నిర్మించారు. ఈ భవనాన్ని శుక్రవారం శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా పీఏసీఎస్ వారు శిలాఫలకం ఏర్పాటు చేశారు. ఇందులో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ, సహకార శాఖా మంత్రి కాకాని గోవర్ధనరెడ్డి, టూరిజం శాఖా మంత్రి ఆర్ కే రోజా తో పాటు మరికొందరి పేర్లు ఉన్నాయి. అయితే తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి పేరు మాత్రం ఈ శిలాఫలకంలో లేదు. ఆయన పేరు లేక పోవడంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన కొందరు ఆశ్చర్యపోయారు. ఇక దళిత సంఘాల వారు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ఇది తెలిసి జరిగిందా...? లేక తెలియక జరిగిందా అర్థం కావడం లేదు. మొత్తానికి ఎంపీ గురుమూర్తి పేరు లేక పోవడం చర్చనీయాంశంగా మారింది.

తూర్పున జోరు వాన - స్తంభించిన జనజీవనం

విశాలాంధ్ర-తొట్టంబేడు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తూర్పు మండలాల్లో శుక్రవారం వర్షం ముంచెత్తింది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో జనజీవనం స్తంభించి పోయింది. జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి వీలు కాలేదు. వర్షం కారణంగా శ్రీకాళహస్తిలో వ్యాపారాలు స్తంభించి పోయాయి. శ్రీకాళహస్తి పట్టణంలో వీధులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు ఎక్కువగా చేరడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక తొట్టంబేడు మండల వ్యాప్తంగా వర్షం జోరుగా కురిసింది. పొలాలన్నీ వర్షపు నీటితో నిండి పోయాయి. పలు గ్రామా ల్లో వంకలు, వాగులు ప్రవహించాయి. వర్షం కారణంగా గ్రామీణ ప్రాంత రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ఈ కారణంగా గ్రామీణులు చాలా ఇబ్బందులు పడ్డారు. మరో రెండు రోజులు వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేయడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షం రబీ రైతులకు మేలు చేకూరుస్తుందని వారు అంటున్నారు. కాగా తుఫాను నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. వర్షం వలన ఎక్కడే ఆపద జరిగితే వెంటనే సహాయ సహకారాలు అందించడానికి ఏర్పాట్లు చేశారు.

ఆన్లైన్ సైబర్ నేరాలకు తిరుపతి సైబర్ సెల్ చెక్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : తిరుపతి జిల్లా సైబర్ సెల్ ఆధ్వర్యంలో ఆన్లైన్ ద్వారా పోగొట్టుకున్న రూ.13.55.000 లక్షల సొమ్మును బాధితుడికి సైబర్ లాబ్ పోలీసులు తిరిగి ఇప్పించారు. ఈ మేరకు తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. తిరుపతి జిల్లా వేంకటగిరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన వేముల హరి కృష్ణ తన అకౌంట్ నుండి ప్రియా సిమెంట్ కొనడానికి ఆన్లైన్ ద్వారా సర్చ్ చేసి ప్రియా సిమెంట్ సేల్స్ ఆఫీసర్ మొబైల్ నెంబర్ తొ మాట్లాడి అక్టోబర్ 1వ తేదీ, అక్టోబర్ 3వ తేదీ మొత్తం 5 వేల బస్తాలకు రూ.13,55,000 లక్షల అనుమనిత వ్యక్తి చెప్పిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ అకౌంట్‌కు పంపించాడు.ఆన్లైన్ లొ ఉన్న నెంబర్ కు బాధితుడు ఫోన్ చేసి మాకు ఇంకా సిమెంట్ రాలేదు అని అడగగా, అనుమానితుడు మరలా 2 వేల సిమెంట్ బస్తాలకు రూ. 5,30,000 రూపాయలు పంపమని కోరగా బాధితుడికి అనుమానం వచ్చి వేంకటగిరి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.పిర్యాదుపై వెంటనే స్పందించి క్రైమ్ నెంబర్:242/2022 గా ఎఫ్ఐఆర్ నమోదు చేసారు, అనంతరము తిరుపతి లో గల సైబర్ సెల్ వారికీ సమాచారం చెప్పగా, వారు వెంటనే స్పందించి బాధితుడు ఇచ్చిన వివరాల ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు అధికారులతో మాట్లాడి, వెంటనే బాధితుడు వంపిన రూ. 13,55,000 రూపాయలు ఫ్రీజ్ చేయడం జరిగింది. వేంకటగిరి కోర్ట్ , బ్యాంక్ వారి సహకారంతో మొత్తం డబ్బులను ప్రాసెస్ చేసి బ్యాంకు అధికారుల ఈ రోజు బాధితుని అకౌంటకు రూ.13,55,000/- లక్షల రూపాయల నగదును తిరిగి జమ చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ అదేసాలపై ముద్దాయిని పట్టుకోవడం కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.ఎంతో కష్టపడి కుడకట్టుకున్న సొమ్ము తిరిగి రాదని అనుకున్న సమయంలొ పోయిన నా సొమ్మును తిరిగి నాకు ఇప్పించినందుకు తిరుపతి జిల్లా పోలీసులకు, సైబర్ లాబ్ పోలీసులకు ధన్యవాదాలు తెలుపుకున్నాడు.ఈవిధమైన సైబర్ నేరాలు ఏవైనా జరిగినపుడు వెంటనే పోలీస్ స్టేషన్ వారికి లేదా తిరుపతి సైబర్ సెల్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీస్ వారు విజ్ఞప్తి చేసారు.

యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : మాజీ విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర సమర యోధులు, కవి అబుల్ కలాం ఆజాద్ జయంతి యునైటెడ్ ఫోరమ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నెల్లూరు జిల్లా మాజీ మైనారిటీ అధికారి అబ్దుల్ హమీద్ హాజరయ్యారు. అబుల్ కలామ్ ఆజాద్ చిత్రప టానికి నివాళు లర్పించారు. విద్యా ర్థులకు మహనీయుని జీవిత వివరించారు. వారి చరిత్రను వ్రాసి, పుస్తకం అందించారు. ఈ సందర్భంగా ఫోరమ్ జాతీయ అధ్యక్షులు రవి రాఘవేంద్ర మాట్లాడుతూ ఇలాంటి గొప్ప వ్యక్తుల అడుగు జాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేగూరు విజయ్ కుమార్, మాకానివెంకటేశ్వర్లు,ఎన్.జితేంద్ర,మొహమ్మద్ అలీ, చనుమూరు. క్రాంతి, మస్తాన్, శ్రీను పాల్గొన్నారు.

గిరిజన హక్కులపై చట్టపరమైన అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాళహస్తి పట్టణ ంలోని టి.జి.పి. కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గిరిజనుల సంక్షేమ గురుకుల పాఠశాలలో (బాలి కలు) గిరిజనుల హక్కుల పై చట్టపరమైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రజ్ఞశ్రీ మాట్లాడుతూ గిరిజ నులు లేక ఆదివాసీలు, భిన్నజాతుల సమాహారమైన భారత ఉపఖండంలో అనేక గిరిజన సముదాయాలు నివసిస్తు న్నాయని చెప్పారు. ఆది వాసీలు తమదైన ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయం, సామాజిక విలువలను కలిగి ఉంటారని తెలిపారు. అదేవి ధంగా ప్రతి ఒక్క గిరిజనులు విద్యాభ్యాసం చేసి వారి హక్కులు తెలు సుకొని జీవన విధానం సాగించాలని చెప్పారు. బాల్య వివాహాలు చేసుకో కూడదని, బాల్య వివాహాల చట్టాల పై అవగాహకలిగించారు. అదేవిధంగా వారికి ఏమైనా సమస్య లు ఉన్న ఒక అర్జీపై గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారిపేరు మీదఅందించిన,ఆసమస్యను పరిష్కరిం చుటకు ప్రయ త్నిస్తామని చెప్పారు. వారికి సమస్యవుంటే 100 ఫోన్‌నెంబర్‌గాని 15100 ఫోన్ నెంబర్ గాని తెలియజేయవలసిందిగా పిల్లలను కోరారు. ఈకార్యక్రమంలోన్యాయవాదులువి.కె.ఎం.ప్రజ్ఞశ్రీ, పారా లీగల్ వాలంటరీలు, హాస్టల్ ఇన్ ఛార్జి పాల్గొన్నారు.

మోడీకి జగన్ స్వాగతం పలకడం హాస్యాస్పదం



విశాలాంధ్ర - పాకాల : విభజన హామీలు నెరవేర్చని ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఘనస్వాగతం పలకడం హాస్యాస్పదంగా ఉందని పిసిసి సభ్యులు , చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కలికిరి నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలో నారాయణస్వామి ఆధ్వర్యంలోప్రధాని రాష్ట్ర పర్యటనకు వ్యతిరేకంగా మోడీ గో బ్యాక్ అంటూ నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా, విభజన హామీలు నెరవేర్చకుండా, విశాఖ ప్లాంటు ప్రైవేటీకరణ చేస్తున్న మోడీకి వ్యతిరేకంగా నిరసన తెలిపాల్సిన సమయంలో ఫ్లెక్సీలతో స్వాగతం పలకడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోడీకి బిజెపి నాయకుల కంటే ఎక్కువగా వైసిపి నాయకులు స్వాగతం పలకడం విడ్డూరంగా ఉందని కేసుల మాఫీ కోసం ముఖ్యమంత్రి బాగా దిగజారిపోయాడని ఆయన విమర్శించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉదయ్ కుమార్, శంకర్, ఆంజనేయులు ,కిరణ్ కుమార్ , నవీన్, హేమాద్రి , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గూడూరు నియోజకవర్గం జగనన్న క్రీడా సంబరాలు



విశాలాంధ్ర - గూడూరు : స్థానిక అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియం నందు గూడూరు నియోజకవర్గ జగనన్న క్రీడా సంబరాలను శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ప్రారంభించారు. వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాంశాలలో నిర్వహించిన ఎంపికలలో నియోజకవర్గం నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్పోర్ట్స్ కన్వీనర్ పఠాన్ కరీముల్లా ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయకుమార్, మైనారిటీ నాయకులు అజీజ్ ఖాన్, గూడూరు ఉపవిద్యాశాఖాధికారి శివప్రకాష్ రెడ్డి, దేవరాజుల రెడ్డి, వ్యాయామవిద్య ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, సురేష్, రమేష్, సందాని బాషా,సుబ్బయ్య,విజయలక్ష్మి,విజయ,కామేశ్వరి,లాలీప్రవీణ, మహిపతి, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు బొజ్జల సుధీర్ రెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం కంచనపల్లెకు చెందిన టీడీపీ సీనియర్ నేత పాగాలి నరసిం హారెడ్డి భార్య విజయలక్ష్మి మృతి చెందడంతో శుక్రవారం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించారు. విజయలక్ష్మి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకుశాంతిచేకూరాలనికోరుకున్నాడు.ఈకార్యక్రమంలో టీడీపీరాష్ట్రకార్యదర్శిగాలి చలపతినా యుడు, మండల అధ్యక్షులుగాలిమురళీనాయుడు,మాజీఎంపీపీకోవిపోలమ్మ,మాజీజడ్పీటీసీగాలి అనసూయమ్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు మోహన్, గురవయ్య, రాఘవయ్య, గిరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి

- ఉపాధి ఉద్యోగాల కోసం 25న పార్లమెంట్ మార్చ్

విశాలాంధ్ర - తిరుపతి : ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని మోడీ చెప్పిన హామీ అమలు కాక దేశంలో నిరుద్యోగం పెరిగిందని, ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వ రంగ సమస్యలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ఉపాధి ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ 25న పార్లమెంటు మార్చి నిర్వహిస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శి కత్తిరవితెలిపారు.శుక్రవారం నాడు స్థానిక తిరుపతి జి. ఎస్.కే.భవన్ నందు పార్లమెంట్ మార్చ్ సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి .ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతూ ఉద్యోగాలు భర్తీ చేయడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నూతనపరిశ్రమలు ఏర్పాటు చేయకుండా యువతకు ఉపాధి కల్పించకపోవడం ద్వారా దేశం నిరుద్యోగ సమస్య పెరుగుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలు లాభాల్లో ఉన్నప్పటికీ రైల్వే ఎల్ఐసి బిఎస్ఎన్ఎల్ విమానాశ్రయాలు గ్యాస్ ఆయిల్ కంపెనీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ,ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం పోరాటం చేస్తే పకోడిబండి పెట్టుకోవాలనిఉచిత సలహాలు ఇవ్వడం దారుణమని అన్నారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి యువతకు నైపుణ్యమైన శిక్షణ ఉద్యోగాలు కలవను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గోబ్యాక్ మోడీ... ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా యువజన హామీల అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలుగా నిర్లక్ష్యం చేస్తున్న మోడీ ఆంధ్రప్రదేశ్లో ఎలా పర్యటయిస్తారని గో బ్యాక్ మోడీ అంటూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రైవేటీకరణ చేస్తే రాజ్యాంగ కల్పించినటువంటి రిజర్వేషన్లు ప్రమాదంలో పడే అవకాశంఉందని ప్రభుత్వ రంగసంస్థలం కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని యువత అంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్.రామకృష్ణ .ఏఐఎస్ఎఫ్.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో సంస్కరణల పేరుతో నూతన విద్యా విధానాన్ని తీసుకురావడం బాధాకరమని అంతర్జాతీయంగా సైన్స్ పెరుగుతున్న నేపథ్యంలో మూఢనమ్మకాలు తెప్పించే విధంగా నూతన విద్య విధానం ఉందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగ సమస్యల అభివృద్ధికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటని ప్రభుత్వ విద్య నెరవేరే చేయడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు .ఈ సమావేశంలో నాగరాజు.సూర్య.బాల.మహేంద్ర.సురేష్. ప్రసాద్.బాల.తదితరులు పాల్గొన్నారు.